క్లుప్తంగా

దేవాలయాలకు నూతన పాలకవర్గం



నియామకపత్రం అందుకుంటున్న సభ్యులు

చింతపల్లి : మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్ వేంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీ, గొడుకొండ్ల వేణుగోపాలస్వామి దేవాలయ కమిటీలను శుక్రవారం దేవాదాయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. వేంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్‌గా ఊరె లక్ష్మణ్‌ను ఎన్నుకోగా వేణు గోపాలస్వామి దేవాలయ చైర్మన్‌గా గోపాల్‌లను ఎన్నుకున్నారు. ధర్మాకర్తలుగా రాంమ్మోహన్, సురిగి వెంకటయ్య, కదారి జంగయ్య, గ్యార ఉమా, ప్రవీణ్ శర్మలను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులతో ఆలయ కమిటీ ఈఓ లక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొందూరు భవానితో పాటు పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలని వినతి

హాలియా : భువనగిరి, సూర్యాపేట సాంఘిక సంక్షేమ హాస్టళ్లల్లో విద్యార్థినుల వరుస ఆత్మహత్యలకు కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సాగర్ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అనుముల మండల తహసీల్దార్ జయశ్రీకి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా జాయింట్ సెక్రటరీ తక్కెళపల్లి శ్రీనివాస్, బీఎస్పీ నాయకులు ముత్యాలు, మధు, తరి రవికుమార్, శేఖర్, లక్ష్మయ్య, శంకర్, ప్రసాద్, ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కాశయ్య



మిర్యాలగూడ టౌన్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందిన నూకపంగు కాశయ్యను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ ఉత్తర్వులను జారీ చేశారు. ఆ ఉత్తర్వులను శుక్రవారం హైదరాబాద్‌లో అందజేశారు. ఈ సందర్భంగా కాశయ్య మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు రామాంజీ సైదులు, తులసీదాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

పెద్దవూర : మండలానికి నూతనంగా మంజూరై స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని శుక్రవారం తహసీల్దార్ సరోజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మండల కేంద్రంలో ఉన్న ఆధార్ కేంద్రాన్ని అర్ధాంతరంగా తొలగించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఆధార్ కేంద్రం లేక నిడమనూరు, పీఏపల్లి, మిర్యాలగూడెం వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం ఆధార్ కేంద్రం ఏర్పాటుతో ఆ ఇబ్బందులు తప్పాయన్నారు. ఆమె వెంట డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి, ఎంఈఓ బాలునాయక్, ఎంపీటీసీ కృష్ణారావు, ఆర్ఐలు దండ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌నాయక్, రాజశేఖర్, శశిధర్, పాల్గొన్నారు.

గురుకుల పీజీటీగా రాజు ఎంపిక

త్రిపురారం : మండలంలోని నీలాయగూడెం గ్రామానికి చెందిన చాగంటి రాజు గురుకుల పీజీటీ టీచర్‌గా ఉద్యోగం సాధించారు. మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన రాజు గ్రంథాలయంలో చదువుకొని ప్రభుత్వం ఉద్యోగం సాధించి యువకు ఆదర్శంగా నిలిచాడు. దీంతో గ్రామస్తులు రాజును అభినందించారు.

అసెంబ్లీలో కులగణనపై తీర్మానం హర్షణీయం

మిర్యాలగూడ టౌన్ తెలంగాణ అసెంబ్లీలో కుల గణనపై ఏకగ్రీవంగా తీర్మానం చేయడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని అసెంబ్లీలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నల్లగొండ జిల్లా బీసీ యువజన సంఘం నాయకులు విజయ్, మధు పాల్గొన్నారు.

20న జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు

నల్లగొండ టూటౌన్: జాతీయ యువజన పార్లమెంట్ ఉత్సవాల్లో భాగంగా ఈనెల 20న ఉదయం 10 గంటలకు నల్లగొండలో జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు పేర్కొన్నారు. 2024 ఫిబ్రవరి 1నాటికి 18 నుంచి 25 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 19వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు జిల్లా కేంద్రంలోని నెహ్రూ యువ కేంద్రంలో గాని, 9052798602 నంబర్‌లో గాని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలకంటి రంగారెడ్డి
- గ్రామీణ భారత్ బంద్‌లో పాల్గొన్న కార్మికులు, రైతులు



దామరచర్లలో రాస్తారోకో చేస్తున్న కార్మిక సంఘం నాయకులు



దేవరకొండ : రాస్తారోకో చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని, మరోసారి మోదీ అధికారంలోకి వస్తే దేశం వినాశనమవుతుందని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశ వ్యాప్త గ్రామీణ బంద్‌లో భాగంగా మిర్యాలగూడ సుందరయ్య పార్క్ నుంచి రాజీవ్ చౌక్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ర్యాలీ ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు మల్లేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, బంటు వెంకటేశ్వర్లు, ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, సైదమ్మ, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కార్మిక సంఘాల నాయకులు బావండ్ల పాండు, మంగారెడ్డి చాంద్‌పాషా, సైదులు, పార్వతీ, అంజిబాబు, రవినాయక్, వెంకటన్న, పద్మ, షమీం, రాణీ, కాశీ, గోపి తదితరులున్నారు.

దామరచర్లలో..

మిర్యాలగూడ : వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ భారత్‌బంద్ శుక్రవారం దామరచర్లలో రాస్తారోకో చేవారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతు వినోద్‌నాయక్, సీపీఐ మండల కార్యదర్శి ధీరావత్ లింగానాయక్‌లు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ దారాదత్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దయానంద్, సుబాని, పాపానాయక్, విజయ్, బాలసైదులు, జమ్ముల కోటయ్య, రామయ్య, కృష్ణ, శంకర్, రమేష్, వెంకట్, శ్రీకాంత్, భరత్, మహేశ్వరి, జహీర్, సైదులు, సైదులు, బాబా, సుదర్శన్ పాల్గొన్నారు.

మాడుగులపల్లి : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్ అన్నారు. కేంద్రం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మండల కేంద్రంలో శుక్రవారం సీఐటీయూ, రైతు సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా నాయకుడు శ్రీకర్, సీఐటీయూ మండల కన్వీనర్ పరుశురాములు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు, పాల్గొన్నారు.



డిండి : నిరసన తెలుపుతున్న కార్మికులు

కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోదీ

హాలియా : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మికుల కడుపు కొట్టి కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతుందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం హాలియా పట్టణంలో కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్‌కె బషీర్, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు అన్వరుద్దీన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్, నాయకులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ

త్రిపురారం : ప్రజా వ్యతిరేఖ విధానాలకు నిరసనగా కార్మికులు చేపట్టిన గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా మండలంలోని కార్మికులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాల నుంచి సాగర్ రోడ్డుపై భారీ ర్యాలీ నిర్వహించి రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ త్రిపురారం మండల కన్వీనర్ నల్లగొండ నర్సారెడ్డి, నాయకులు మాచారపు రామకృష్ణ, ధైద శ్రీనివాస్, నారాయణ, వెంకటేశ్వర్లు, లక్ష్మీ నారాయణ. వెంకన్న, శ్రీను, అంజయ్య, సురేష్, ముత్తమ్మ, బ్రహ్మచారీ, శీలా సైదులు,దనలక్ష్మీ, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : దేశవ్యాప్త రైతు కార్మిక గ్రామీణబంధు సందర్భంగా గుర్రంపోడు మండలకేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. నరేంద్రమోదీ ప్రభుత్వం రైతు సంఘాల నాయకులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వనమాల కామేశ్వర్, సీపీఐ మండల కార్యదర్శి రేపాక లక్ష్మీపతి, విప్లవ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జక్కల నర్సింహ్మా, జిల్లా మధ్యాహ్నబోజన కార్మిక సంఘం అధ్యక్షుడు మేడి సైదులు పాల్గొన్నారు.



తిపురారం : ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

బీజేపీకి గుణపాఠం చెప్పాలి

దేవరకొండ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని తద్వారా కార్మిక వర్గాల హక్కులను కాపాడుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా శుక్రవారం సీఐటీయూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి, దేప సుదర్శన్‌రెడ్డి, నాగటి నాగరాజు, పాందురంగారెడ్డి, జూలూరి వెంకట్రాములు, అలమోని మల్లయ్య, లింగయ్య, పర్వతరెడ్డి, పాల్గొన్నారు.

డిండి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ మైనోద్దీన్ అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన దేశవ్యాప్త సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం స్థానిక రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద కార్మికులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, కనకాచారి, లింగమయ్య, హుస్సేన్, చక్రీ, జవహర్‌లాల్, సాల్గొన్నారు.



మిర్యాలగూడ అర్బన్ : ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



హాలియాలో..

మోదీ దిష్టి బొమ్మ దహనం

కొండమల్లేపల్లి : దేశ వ్యాప్త గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా మండల కేంద్రంలో కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కంబాపల్లి ఆనంద్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, చరణ్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాస్తారోకో

చింతపల్లి : కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగగా శుక్రవారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ నాయకులు గ్రామీణ భారత్ బంద్‌ను చేపట్టారు. హైదరాబాద్-నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, మండల కార్యదర్శి మాడుగుల సైదులు, మల్లోజు శేఖరాచారి, పాల్గొన్నారు.



మిర్యాలగూడ అర్బన్ : రాస్తారోకో నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు



మాడుగులపల్లి : ధర్నా చేస్తున్న సీఐటీయూ, రైతు సంఘం నాయకులు



మిర్యాలగూడ అర్బన్ : ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో..



గుర్రంపోడులో..

గుర్రంపోడు ఎంపీడీఓగా మంజుల

గుర్రంపోడు : మండల అభివృద్ధి అధికారిణిగా పి.మంజుల శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె సంగారెడ్డి జిల్లా కల్హేరు మండలం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన శ్రీపాద సుధాకర్ రంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లారు.

కొండమల్లేపల్లి ఎంపీడీఓగా రాంరెడ్డి

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి ఎంపీడీఓగా రాంరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సిద్ధిపేట జిల్లా కొండపాక మండలం నుంచి బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం సిబ్బందితో సమావేశం అయ్యారు. ఈసమావేశంలో ఏపీఓ రామచంద్రనాయక్, పంచాయతీ కార్యదర్శిలు, జూనియర్ అసిస్టెంట్లు, గంగిడి వినోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా సత్యప్రభ

త్రిపురారం : త్రిపురారం ఎంపీడీఓ అలివేలు మంగమ్మ బదిలీకావడంతో అదే కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సత్యప్రభ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది సత్యప్రభను సన్మానించారు.

నిడమనూరు ఎంపీడీఓగా వెంకటేశం

నిడమనూరు : నిడమనూరు ఎంపీడీఓ గా గుర్రం వెంకటేశం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రమోద్ కుమార్‌ను యాదాద్రి-భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలానికి బదిలీ కాగా, సంగారెడ్డి జిల్లా రాయ్‌కోడ్ మండల ఎంపీడీఓగా పనిచేస్తున్న గుర్రం వెంకటేశం నిడమనూరు ఎంపీడీఓగా వెంకటేశం బదిలీపై వచ్చారు.

దేవరకొండ ఎంపీడీఓగా సుదర్శన్‌రెడ్డి

దేవరకొండ : దేవరకొండ ఎంపీడీఓగా జె. సుదర్శన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వర్తించిన శర్మ సిద్దిపేట జిల్లా ములుగు మండలానికి బదిలీపై వెళ్లాడు. ఆయన స్థానంలో వికారాబాద్ జిల్లా తాండూరు ఎంపీడీఓగా పనిచేసిన సుదర్శన్‌రెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఎంపీడీఓకు ఘన స్వాగతం పలికారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా మోహన్‌రెడ్డి

పెద్దవూర : మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా వర్కాల మోహన్‌రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన జి.లక్ష్మి బదిలీపై సూర్యాపేట జిల్లాకు వెళ్లారు. పెదఅడిశర్లపల్లి మండలం ఎంపీఓగా పనిచేస్తున్న వర్కాల మోహన్‌రెడ్డి బదిలీపై పెద్దవూర ఎంపీఓగా వచ్చారు. ఆయనకు పంచాయతీ కార్యదర్శులు అధ్యక్షుడు ధాకునాయక్, విజయ్‌కుమార్, సాదిక్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది శాలువాతో సత్కరించి, పూలబొకేను అందించారు.

విద్యార్థులకు అభినందన

డిండి : ఇటీవల వెలువడిన జేఈఈ ఫలితాల్లో తమ ప్రతిభను కనబర్చి మెయిన్స్‌కు అర్హత సాధించిన మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన వి.మాధవి, కే.రాజేశ్వరి, శరత్, శ్రీకాంత్, సాయికిరణ్‌లను అధ్యాపకులు శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.కర్ణాకర్ మాట్లాడుతూ డిండి ఆదర్శ పాఠశాల, కళాశాల నుంచి ఐదుమంది మెయిన్స్‌కు అర్హత సాధించారని తెలిపారు. అభినందించిన వారిలో అధ్యాపకులు రఘునందన్, అంజయ్య, జయంతి, నాగరాజు, ఆంజనేయులు తదితరులున్నారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు



హాలియా : వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

హాలియా : పట్టణంలోని స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు గోవర్ధనా రాఘవాచార్యులు ఆధ్వర్యంలో సూర్య భగవానుడికి పంచామృత అభిషేకాలు, సామూహిక ఆదిత్య హృదయ స్తోత్రం, పారాయణం, అర్చన, పొంగలి నివేదన తదితర పూజలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాములు గౌడ్, మనాది రవీందర్, యాదా దేవలోకం, వెంకటేశ్వర్లు, సరస్వతి, వెంకట్‌రెడ్డి, యశ్వంత్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : రథ సప్తమిని పురస్కరించుకొని కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని వాసవీమాత దేవాయలంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గీతాపారాయణం, కుంకుమార్చన, లలిత, విష్ణు సహస్ర నామాలు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలకు సహకరించే దాత మంచికంటి రాధయ్య దంపతులను సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఊరె జనార్ధన్, కామిశెట్టి పాండరయ్య, తేరటిపల్లి బుచ్చిరాములు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చింతపల్లి : మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం చెన్నకేశవ స్వామి రథోత్సవం కన్నుల పండువగా సాగింది. గ్రామ పురవీధుల్లో మంగళ వాయిద్యాలతో భక్తులు రథాన్ని లాగారు.ఉత్సవాలను తిలకించేందుకు గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యతో తరలివచ్చారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, పరమేశ్, మల్లేశ్, చిన్నా, వెంకటయ్య, రాములు, పాల్గొన్నారు.

మిర్యాలగూడ డీఎస్పీగా రాజశేఖరరాజు



నూతన డీఎస్పీకి మొక్క అందజేస్తున్న డీఎస్పీ వెంకటగిరి

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ డీఎస్పీగా జరాజశేఖరరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న డీఎస్పీ పి.వెంకటగిరిని ఉన్నతాధికారులు హైదరాబాద్‌కు బదిలీ చేయగా ఆయ స్థానంలో రాజశేఖరరాజును నియమించారు. రాజశేఖరరాజుకు బదిలీ పై వెళ్తున్న డీఎస్పీ వెంకటగిరి బాధ్యతలు అప్పగించి పుష్పగుచ్ఛం అందజేశారు. కాగా ఖమ్మం జిల్లాకు చెందిన కె.రాజశేఖర్ రాజు 1996లో ఎస్ఐ గా పోలీసు శాఖలో చేరి ఆదిలాబాద్, వరంగల్, కరింనగర్ జిల్లాలోనని చేశారు. 2011లో సీఐగా పదోన్నతి పొంది కరింనగర్, గూడూరు, కోరుట్ల లోని చేశారు. 2023 జూన్‌లో డిఎస్పిగా పదోన్నతి పొందిన ఆయన నిజామాబాద్ టాస్క్‌ఫోర్స్ లో పని చేస్తూ మిర్యాలగూడ కు బదిలీపై వచ్చారు.

ఆటో డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకోవాలి

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకోవాలని ఆటో యూనియన్ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జి. వెంకన్న, ఉపాధ్యక్షులు ఆర్.రవిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ధర్నాతో ట్రాఫిక్ జామ్ కావడంతో ఎస్ఐ రామ్మూర్తి ఆటో డ్రైవర్లకు సర్ది చెప్పడంతో వారు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో ఆదిరాల శ్రీనివాస్, జహంగీర్, గోవర్ధన్, వెంకటయ్య తదతరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల రాస్తారోకో

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పెట్టడంతో ఆటో కార్మికులు, యాజమానులు ఉపాధిని కొల్పోయారంటూ శుక్రవారం తెలంగాణ ఆటో మోటార్స్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సాగర్ రోడ్డులోని ప్లైఓవర్ బ్రిడ్జి వద్ద రాస్తారోకో నిర్వహించారు. స్వతంత్ర ప్రజాపోరు సమితి ఆటో యూనియ్(ఇండిపెండెంట్) ఆధ్వర్యంలో స్థానిక ఈదులగూడెం వద్ద రాస్తారోకో నిర్వహించారు. దీంతో డీఎస్పీ వెంకటగిరి ఆటో కార్మికులకు సర్దిచెప్పడంతో ఆందోళనను విరమించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయాల్లో వినతపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మహ్మద్ నాజర్ అలీమిర్జా, యాదయ్య గౌడ్, ఏెంకన్న, సాజీద్, శేఖర్, శ్రీను, సాల్మన్, సైదులు, ఖదీర్, రమేష్, సురేష్, శ్రీను, రఫీ, నవీన్, నరేష్, వెంకట్, కళ్యాణ్, నాగు, మల్లయ్య, రాజశేఖర్, శివ పాల్గొన్నారు.



ఈదులగూడెం వద్ద రాస్తారోకో నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

అడవిదేవులపల్లి : ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం బంద్ నిర్వహించారు. అనంతరం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు గొడుగు హనుమయ్య మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో ఆటో కార్మికులకు జీవనోపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఆటో కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు నాగులు, పసుపులేటి అంజి, శ్రీను,. అంజి, సైదయ్య తదితరులున్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా మహ్మద్ యూసుఫ్

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్‌గా మహ్మద్ యూసుఫ్ శుక్రవారం సాయంత్రం బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న పూర్ణచందర్ వనపర్తి మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (కారర్వాన్)లో డిప్యూటీ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ కొత్తగూడెం భద్రాద్రిలోని పాల్వంచ మున్సిపాటీకి బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులను జారీ చేశారు. అయితే పాల్వంచలో జాయినింగ్ అయ్యేందుకు వెళ్తుండగా ఆ ఉత్తర్వులను నిలుపుదల చేసి మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ ఉత్తర్వులు జారీ చేయడంతో మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

మున్సిపల్ డీఈ, ఏఈ బదిలీలు

మిర్యాలగూడ మున్సిపాలిటీలో డీఈగా కొనసాగుతున్న సాయిలక్ష్మి రామగుండం కార్పొరేషన్‌కు బదిలీ కాగా ఆమె స్థానంలో నల్లగొండ మున్సిపాలిటీలో పనిచేస్తున్న డీఈ వెంకన్నకు మిర్యాలగూడ మున్సిపాలిటీ అదనపు బాధ్యతలను అప్పగించారు. అదే విధంగా ఏఈగా పని చేస్తున్న హసీంబాబా నల్లగొండ మున్సిపాలిటీకి బదిలీ కాగా ఆయన స్థానంలో హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో ఏఈగా పని చేస్తున్న వినోద్‌కు అదనపు బాధ్యతలను ఇస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులను జారీ చేశారు. వీరు త్వరలో బాధ్యతలను స్వీకరించనున్నట్లు తెలిపారు.

డీఎస్పీ వెంకటగిరికి సన్మానం



డీఎస్పీ వెంకటగిరిని సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ డీఎస్పీ పనిచేసి బదిలీపై వెళ్తున్న వెంకటగిరిని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ముందుగా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో శ్రీ మాద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మంద్రస్వామి ఆలయంలో డీఎస్పీ ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ఆలయంలోని శివుడికి అత్యంత ప్రీతమైన ఆకు మారేడు చెట్టు డీఎస్పీ నాటారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ సంఘం రాష్ట్ర నేత, సంఘం గౌరవ అధ్యక్షులు అన్నబిమోజు నాగార్జునచారి, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి వెంకటాచారి, నాయకులు సైదాచారి, గోవర్ధనచారి, దుర్గాప్రసాద్, పాండురంగాచారి, సత్యనారాయణ, నాగాచారి, నాగాచారి తదితరులు పాల్గొన్నారు.


వైభవంగా కల్యాణోత్సవం

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి గ్రామ శివారులో గల కృష్ణానది వద్ద గల బౌద్ధమ దేవాయలంలో శుక్రవారం కొలువైన ఉషా పద్మిని ఛాయా సమేత శ్రీసూర్యనారాయణస్వామి సప్తమ వార్షికోత్సవ కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా పద్మశెట్టి కోటేశ్వర్‌రావు-లక్ష్మి, పూజారి యడవల్లి రఘురామయ్య ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం రథ సప్తమి సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నలమోతు సిద్ధార్థ, ఎంపీపీ బాలాజీనాయక్, మాజీ ఎంపీపీ కూరాకుల మంగమ్మ, జెడ్పీటీసీ సేవ్యా నాయక్, వైస్ ఎంపీపీ కూరాకుల మల్లేశ్వరీ గోపినాథ్, ఇంజం శ్రీధర్, పోలు నాగార్జున, తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీఓ లలితాసుబ్బారెడ్డి, ఎస్ఐ హరిబాబులతో పాటు భక్తులు పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఈ - వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కార్తికేశ్వరి

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలో టీఎస్ కేసీ టాస్క్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఈ - వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. టాస్క్ రిసోర్స్ పర్సన్ కుమారి కార్తికేశ్వరి ఈ వేస్ట్ మేనేజ్‌మెంట్ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు ప్రోగ్రాంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య, టాస్క్ ఎఫ్‌టీఎం శ్రావణి, వైస్ ప్రిన్సిపాల్ టి.వెంకటరమణ, టీఎస్‌కేసీ కో ఆర్డినేటర్ జి.నరేష్, అధ్యాపకులు నర్సింగ్ కోటయ్య, నరేందర్‌రెడ్డి, రమేష్, రమణయ్య, వెంకన్న, హేమా, సునందా, స్వప్న, నాగరేఖరాణి తదితరులు పాల్గొన్నారు.

బైక్, క్రూయిజర్ ఢీ .. ఒకరికి గాయాలు

చింతపల్లి: మండల పరిధిలోని విరాట్‌నగర్ కాలనీ సమీపంలో హైదరాబాద్-నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై బైక్, క్రూయిజర్ వాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం.. చింతపల్లి వైపు నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న క్రూయిజర్ వాహనం, కుర్మేడు వైపు నుంచి చింతపల్లి వైపు వస్తున్న బైక్ విరాట్‌నగర్ కాలనీ సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం అందుగుల గ్రామానికి చెందిన బైకని పెద్దయ్య తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం మాల్‌లోని పీపుల్స్ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చీరల పంపిణీ

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు గ్రామంలో కోలాట బృంద మహిళలు 100మందికి గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బైరవోని నగేష్ శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, వెంకటేశం, వెంకన్న, నాగరాజు, రాంబాబు, నరేందర్, లింగయ్య, మహ్మద్, ఇర్ఫాన్, అబ్బాస్, పాల్గొన్నారు.